

ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన అంపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

## చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

ధారూరు, నవంబర్ 18 : తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలోని ప్రతి పల్లెల్లోనూ అభివృద్ధి జరిగిందని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని అంపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీల నాయకులు 30 మంది సర్పం చ్ చంద్రకళాబాబయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నాయకులు బాబయ్య, బాలూనాయక్ పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి చేరికలు
### ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కిష్టఫర్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రాంచంద్రయ్య, ఉలేందర్, చంద్రయ్య, వెంకటయ్య, పోచయ్య, ప్రవీణ్‌కుమార్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కిష్టఫర్‌కు బీఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

## మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బాలకిషన్ యాదవ్

# గులాబీ గూటికి స్వతంత్ర అభ్యర్థి

కొడంగల్, నవంబర్ 18 : కొడంగల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బాలకిషన్ యాదవ్ గులాబీ గూటికి చేరారు. తన నామినేషన్‌ను ఉపసంహరించుకొన్న బాలకిషన్ శుక్రవారం రాత్రి మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుద్యాల మండలంలోని పోలెపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ యాదవ్ గత ఎన్నికల్లో టీడీపీ నుంచి బీ ఫాం ఆశించి కొడంగల్ ఎన్నికల బరిలో నిలిచారు. బీ ఫాం అందక పోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 5వేలకు పైగా మెజారిటీని దక్కించుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే పట్నం నరేందరెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిని సాధించినందుకు ఆకర్శితుడై నామినేషన్‌ను ఉపసంహరించుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలోకి బాలకిషన్‌ను మంత్రి కేటీఆర్ గులాబీ కండువాతో సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌తో కలిసి రావాలని మంత్రి కోరారు. శనివారం దుద్యాల మండలంలో రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలోనే బాలకిషన్ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.



బాలకిషన్ యాదవ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డి

# టాప్‌గేర్‌లో కారు

- కాంగ్రెస్, బీజేపీలను వీడి బీఆర్ఎస్‌లోకి..
- ఎన్నికల సమరంలో గులాబీ పార్టీ దూకుడు
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రులు కేటీఆర్, మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, కాలె యాదయ్య, మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి

# అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్‌లో ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

షాబాద్, నవంబర్ 18: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో స్థానిక జడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల, షాబాద్ మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున గులాబీ పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఎన్నికల తర్వాత ప్రతిపక్ష పార్టీలు కనుమరుగవ్వడం ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు కాగానే మరిన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేసేలా సీఎం కేసీఆర్ ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HOUSE FOR SALE**

★New House for Sale: 2BHK, Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647.
NT-314413

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786

**KIDNEY STONES**

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



తాండూరు: ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు

# మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి

## ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 18 : నియోజకవర్గంలో చేపట్టిన ప్రగతిని చూసి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి కోరారు. శనివారం రోహిత్‌రెడ్డి సమక్షంలో తాండూరు పట్టణం, పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, బషీరాబాద్ మండలంలోని దామర్‌చెడ్ గ్రామాల నుంచి యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. తమ కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ పార్టీలో చేరిన యువతకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### హన్మాపూర్‌లో..

పెద్దేముల్ : మండల పరిధిలోని హన్మాపూర్‌కు చెందిన పలువురు బీజేపీ, ఇతర పార్టీల నాయకులు శనివారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ బూత్ అధ్యక్షుడు లొంక మహిపాల్‌తో పాటు మరో 30 మంది బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలను కప్పుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పసుల వెంకట్, రమాకాంత్, అఖిల్, ప్రభు, శ్రీను, నర్సింహులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్ణాలు బీఆర్ఎస్ వెంటే..



పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 18 : అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 30 మంది, దోమ మండలంలోని రాకొండ గ్రామానికి చెందిన బీజేపీ, కాం గ్రెస్ కార్యకర్తలు 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొమ్మిదిన్నర సంవత్సరాల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్ అధికారంలో ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలోనే తమకంతా మేలు చేకూరిందని.. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బాల య్య తదితరులు పాల్గొన్నారు.

### ఇప్పాయిపల్లిలో..

కులకచర్ల : మండల పరిధిలోని ఇప్పాయిపల్లిలో బీజేపీకి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతసాగర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కొప్పుల మహేశ్ రెడ్డి సమక్షంలో చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.